రోడ్డు పక్కన పసిగుడ్డు



నవతెలంగాణ-పటాన్‌చెరు

అప్పుడే పుట్టిన ఓ ఆడ శిశువును రోడ్డు పక్కనే వదిలేసిన హృదయ విదారకర ఘటన పారిశ్రామికవాడలోని క్యాసారం గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. బీడీఎల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని క్యాసారం గ్రామంలో ఉదయం 6:30 గంటల సమయంలో బుచ్చి గారి అనసూయ ఇంటి ముందు వాకిలి ఊడ్చడానికి బయటికి వచ్చింది. అయితే ఆమె ఇంటికి కొద్ది దూరంలో రోడ్డు పక్కన శిశువు ఏడుపు వినిపించగా దగ్గరికి వెళ్లి చూసింది. రక్తపు మరకలతో అప్పుడే పుట్టిన ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు బట్టలో చుట్టి వదిలి వెళ్ళిపోగా.. ఆమె వెంటనే గ్రామంలోని అంగన్వాడి టీచర్ హేమలత, కల్పలత, ఆశ వర్కర్ గీతాంజలకు తెలియజేశారు. వారు ఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు, పై అధికారులకు సమాచారం ఇచ్చారు. పై అధికారుల సూచనల మేరకు కల్పలత, గీతంజలిలు ప్రైవేటు అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని శిశు విహార్‌కు ఆ శిశువును తరలించారు. అంగన్వాడి టీచర్ హేమలత పిర్యాదు మేరకు ఎస్సై సాయిలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 16 ఏప్రిల్ 2023

విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కలిసి రావాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలు ఎదురు కుంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి రావాలని ఏక అభిప్రాయానికి వచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతాల్లో వివిధ రంగాలలో పనిచేస్తున్న విశ్వకర్మలకు ఆర్థికంగా రాణించేలా ప్రత్యేక యూనిట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్వకర్మల సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే నిరహరధీక్ష, ఆత్మీయ సభ ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగేల మన పోరాటం ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్గోజు దామోదరాచారి, ఎగ్గోజు.కనకాచారి, ఎగ్గోజు చంద్రమౌళిచారి, చేల్లోజు నాగభూషణాచారి, మండల ఆర్గనైజర్, ఏగోజు భాస్కరాచారి, నియోజక కన్వీనర్, ఎగ్గోజు సుదర్శనాచారి, కో కన్వీనర్ ఎగ్గోజు సదానందాచారి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే స్వచ్ఛ సర్వేక్షన్: ఎమ్మెల్యే



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిహెచ్‌ఎంసి పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్-ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రజలతో జరిగిన ముఖాముఖిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కాలనీని అన్ని విషయాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా అన్ని శాఖల అధికారులు ప్రతిరోజు ఉదయం రెండు కాలనీలలో పర్యటిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమైతే అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. 14 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో ప్రతి అధికారి నిబద్ధతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజులకు ఒకసారి తానే ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేదని తెలిపారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు అఫ్జల్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాదుల్‌నగర్‌లో నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని సాదుల్‌నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను నేడు(ఆదివారం) చేపట్టనున్నట్టు సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హైబ్రిడ్ వరి విత్తనాలపై రైతులకు అవగాహన



నవ తెలంగాణ - దౌల్తాబాద్

నాథ్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఉమ్మడి నరసింహారెడ్డి వరి పంటను శనివారం పరిశీలించి హైబ్రిడ్ వరి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. నాథ్ 2020 రకంను సాగుచేస రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఏజీయం శివప్రసాదరావు అన్నారు. అనంతరం పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాథ్ సీడ్స్ కంపెనీ సిబ్బంది రైతులకు పంట రక్షణకు చేపట్టవలసిన పద్ధతులపై అవగాహన కల్పించారు. సదస్సుకు హాజరైన రైతులకు టిఫిన్బం బాక్సు అందజేశారు. మేనేజర్ అఖిల్ సాయి, డీలర్ నాగప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్ అందజేత



నవతెలంగాణ- సిద్ది పేటరూరల్

మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో సర్పంచ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు పెన్షన్ తో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తుందని అన్నారు. బోదకాలు ఉన్నవారు ఇంటి వద్దనే పరిశుభ్రత ఉండడం కోసం ప్రభుత్వం మగ్గు ,టవల, మందులు, సబ్బు, కిట్టు లో ఉంటాయని వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఫైలేరియా వ్యాధి రహిత తెలంగాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ రాధ, పంచాయతీ సెక్రెటరీ సునైనా రాణి, తదితరులు పాల్గొన్నారు.

బీటలువారిని సీసీరోడ్డును పరిశీలించిన ఏఈ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో బీటలువారిన సీసీరోడ్డును శనివారం పంచాయతీరాజ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ పరిశీలించారు. నవతెలంగాణ దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'సీసీ రోడ్డుకు బీటలు' అనే కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజేష్ మల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. బీటలువారిని సీసీరోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎండల వల్ల నీళ్లు పట్టక రోడ్డు బీటలువారిందన్నారు. శాంపిల్స్ తీసుకున్నామన్నారు. అవకతవకలు జరిగినట్టు తేలితే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం



- ఉమ్మడి జిల్లాలో వరి కోతలు షురూ
- కొనుగోలు కేంద్రాల గుర్తింపు
- గోనె సంచులు, తార్పాలిన్లు, మిషన్లు అవసరం
- జూన్ వరకు యాసంగీ సీజన్ ధాన్యం కొనుగోళ్లు
- సీఎంఆర్ పెట్టని మిల్లులపై చర్యలు

యాసంగి సీజన్ వరి కోతలు షురూ అవుతున్నాయి. ముందస్తు నాట్లు వేసిన ప్రాంతాల్లో వరిపైర్లు ఎర్రబ దుతుండగా ఆలస్యంగా వేసిన పైర్లు పొట్టవిచ్చుకునే దశలో ఉన్నాయి. ఏప్రిల్ మాసంలో 25 శాతానికిపైగా వరి ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశముండడంతో కొనుగోలు కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నారు. సివిల్ సప్లయి, ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన కేంద్రాల గుర్తింపుతో పాటు గోనె సంచులు, తార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ యంత్రాలను సిద్ధం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు మూడు జిల్లాల కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వరి పైర్లు కోతకొస్తున్నాయి. ముందు వెనకా మూడునాలుగు వారాల తేడాతో వరి కోతలు పూర్తవ్వనున్నాయి. ఇప్పటికే ముందస్తు నాట్లు వేసిన పైర్లు కోత దశకు వచ్చాయి. కోతలు మొదలైతే వెంటనే ధాన్యం మార్కెట్‌కు వచ్చేస్తుంది. అందుకే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ యాసంగీ ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 1.80 లక్షల ఎకరాల వరకు వరి సాగైంది. సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షా 342 ఎకరాల్లో వరి వేశారు. 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశముంది. సిద్దిపేట జిల్లాలో 75 వేల ఎకరాల్లో వరి సాగైంది. 1.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే పరిస్థితి ఉంది. యాసంగీ సీజన్‌లో బోర్లు, బావులతో పాటు సాగునీటి వనరులున్న ప్రాంతాల్లో వరి సాగు పెరిగింది. విద్యుత్ కోతల్లేకుండా సరఫరా కావడంతో పైర్లు ఎండిపోలేదు. సాగు విస్తీర్ణం గతేడాది యాసంగీ సీజన్ కంటే కూడా పెరగడంత దిగుబడులు కూడా పెరిగే అవకాశముంది.

కొనుగోలు కేంద్రాల సిద్ధం

వరి ధాన్యం మార్కెట్‌కు వచ్చిన వెంటనే కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. మెదక్ జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేయనున్నారు. ఐకేపీ ద్వారా 102, సీడీ, ఎస్‌సీఏ ద్వారా 236, మార్కెటింగ్ శాఖ దారా 3 చొప్పున 236 కొనుగోలు కేంద్రాల్ని పెట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో యాసంగీ సీజన్‌లో 209 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. సిద్దిపేటలోనూ గతం మాదిరే 180 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నారు. మూడు జిల్లాలో స్థానికంగా పండే ధాన్యాన్ని బట్టి కొనుగోలు కేంద్రాలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరి కోతలు ఊపందుకున్న తర్వాత అదనంగా కొన్ని సెంటర్లను పెట్టేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల గుర్తింపుతో పాటు అవసరమైన గోనె సంచుల్ని సేకరించే పనిలో పడ్డారు. గతంలో ఉపయోగించిన సంచులు పోగా కొత్తగా కావాల్సిన సంచుల కోసం ప్రతిపాదనలు పంపారు. అదే విధంగా తార్పాలిన్లు, తూకం, తేమ యంత్రాలను సిద్ధం చేస్తున్నారు. అకాల వర్షాలు పడే అవకాశమున్నందున ధాన్యం తడిసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన తార్పాలిన్లను సేకరిస్తున్నారు. తేమ మిషన్లు, తూకం కాంటాలను రిపేర్లు చేయించి సిద్ధం చేస్తున్నారు.

సమన్వయం, శిక్షణ

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వివిధ శాఖల సమన్వయం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్వాహకులు, మిల్లర్లు, అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ధాన్యం పోసేందుకు సరిపడ స్థలం ఉండేలా చూడడం, టోకెన్ పద్ధతిలో తూకం వేయడం, తేమ శాతం సరిచూసి గ్రేడ్‌లుగా విభజించడం, కాంటా వేసే విషయంలో కొలతల్లో మోసాల్లేకుండా చర్యలు తీసుకోవడం, ధాన్యం కాంటా వేసిన తర్వాత ట్రక్ రసీదులు, మిల్లుల్లో కాంటా వేసిన రసీదులు, రికార్డుల నమోదు, రైతుల వివరాలు పొందుపర్చడం, ధాన్యం ధర నిర్ణయం, రైతు ఖాతాల్లో డబ్బులు జమచేయడం, మార్కెట్ సెంటర్ నుంచి మిల్లులకు ధాన్యం రవాణా చేసేందుకు వాహనాలు సమకూర్చడం వంటి విషయాలపై శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ, సివిల్ సప్లయి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్కెటింగ్ శాఖ, డీసీఎంఎస్, రెవెన్యూ, పోలీస్, ఆర్టీఏ శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించనున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఈ నెలలో ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ ఇవ్వనున్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు



యాసంగీ సీజన్‌లో రైతులు పండించే ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లను సవ్యంగా నిర్వహించేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ సీజన్‌లో వరి సాగు పెరిగింది. ఆ మేరకు ధాన్యం కూడా అదనంగా మార్కెట్‌కు వచ్చే అవకాశముంది. ఇప్పటికే కొన్ని చోట్ల వరి కోతలు షురూ అయ్యాయి. అందుకే కొనుగోలు కేంద్రాల్ని సిద్ధం చేశాం. జిల్లాకు 51.75 లక్షల గోనె సంచులు అవసరముంది. ఇందులో 39.29 లక్షల గోనె సంచులు పాతవి ఉన్నాయి. కొత్తగా 12 లక్షల గోనె సంచులు అవసరముండగా ప్రతిపాదనలు పంపాము. పాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, తార్పాలిన్లు సిద్ధం చేస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే రైస్ మిల్లులు యాసంగీ, వానాకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ పూర్తి స్థాయిలో పెట్టారు. మరో 20 శాతం మిగిలిన సీఎంఆర్ కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- వీరారెడ్డి, అదనపు కలెక్టర్, సంగారెడ్డి

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- నామినేటెడ్ పదవులలో రిజ్వేషన్ల అమలు కోసం ప్రత్యేక చట్టం చేయాలి
- ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య



నవ తెలంగాణ మెదక్ టౌన్

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలని, ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని, నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి ప్రత్యేక చట్టం చేయాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి యశోద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జనాభా లెక్కలు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షలు, 7 రకాల వైకల్యాలు ప్రకారం అని ప్రభుత్వం గతంలో ప్రకటించిందన్నారు. ప్రస్తుతం 2016 ఆర్‌పీడీ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలు ఉన్నాయన్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ డిసేబుల్ స్టడీస్ ఇండియా రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు వికలాంగులు ఉన్నారని పేర్కొందని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో వికలాంగుల జనాభా శాతం 12.02.దేశ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది వికలాంగులు ఉన్నారు. ఇప్పటికీ అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన అన్నారు. వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలలో వాటా 12.02 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కొన్ని తరగతుల జనాభా కంటే వికలాంగుల జనభానే ఎక్కువ అని రిపోర్ట్ ప్రకారం తెలుస్తుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల డిమాండ్ల చుట్టూ రాజకీయ పార్టీలు తిరిగే విధంగా బలమైన ఉద్యమం తెలంగాణ రాష్ట్రంలో రావలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మన హక్కులు, సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేష్ల అమలు కోసం పోరాడాలనీ అన్నారు. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి బస్వరాజు, జిల్లా కార్యదర్శి కే యశోద, జిల్లా ఉపాధ్యక్షులు అగమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గ, బి కవిత, జిల్లా నాయకులు గుమ్మడిదల శ్రీనివాస్, పి శ్రీనివాస్, యాదగిరి, కిష్టయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి





నవ తెలంగాణ-దౌల్తాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల అవలంబిస్తున్న తీరుకు నిరసనగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ముందస్తు సమ్మె నోటీసులు దౌల్తాబాద్ మండల ఈవోపీఆర్డీ సయ్యద్ గఫూర్ ఖాద్రికి అందజేశారు. ఆ సంఘం అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేసి గడిచిన 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో యాదగిరి, సతీష్, విమల, నరేష్, ప్రత్యూష, భరద్వాజ్, మౌనిక, అనిల్, ప్రవీణ్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవాతెలంగాణ ములుగు : తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నందున తమను ఎగ్జామ్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా సర్వీస్‌తో కూడిన రెగ్యులరైజేషన్ చేయాలని, తమ కార్యాచరణ సమ్మె నోటీసును జగదేవపూర్ ఎంపీడీవో వేంకటేశ్వర రెడ్డికి, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు, డీయేల్పివో వేదవతికి శనివారం జూనియర్ కార్యదర్శులు అందజేశారు. నాలుగు సంవత్సరాల గడువు ముగిసినందున తమను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 28 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, గజ్వేల్ డివిజన్ కోఆర్డినేటర్ ప్రశాంత్, మండల అధ్యక్షుడు వేణు, జనరల్ సెక్రెటరీ సత్యం, మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బాల్ చెంద్రం కార్యదర్శులు పాల్గొన్నారు

సొంతింటి కల నెరవేర్చే పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్

- రేరా, డీటీసీపీ అప్రోవల్ వెంచర్
- గజ్వేల్ రింగు రోడ్డుకు అతి చేరువలో
- 9 ఎకరాల్లో అన్ని సదుపాయాలతో ప్లాట్స్ లగ్జరీ విల్లాస్ నిర్మాణం
- టీవీఆర్ ఇన్ఫ్రాసపోర్ట్‌తో పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సొంతింటి కల నెరవేర్చుకునే ప్రతి ఒక్కరికి గజ్వేల్ పట్టణ రింగ్ రోడ్డు అతి చేరువలో 9 ఎకరాల్లో టివిఆర్ ఇన్ఫ్రా సపోర్టుతో పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్ వెంచర్ ప్రారంభమైంది. ఈ వెంచర్ రేరా, డిటిసిపి పర్మిషన్ ప్రకారం అన్ని సౌకర్యాలను సామాన్యులకు అందుబాటులో ఉంచింది. ఇందులో 97 ఫ్లాట్స్ తో పాటు లగ్జరీ విల్లాస్ నిర్మాణం కాబోతున్నాయి. సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ, హైదరాబాద్ కు అతి చేరువలో ఇలాంటి వెంచర్ గజ్వేల్ లో ప్రారంభం కావడం ఇక్కడి ప్రజల అదృష్టం. పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్‌ను ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్. సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఇన్వెస్ట్మెంట్ చేసేవారు. పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్‌లో చేస్తే అన్ని సదుపాయాలు, బ్యాంకు లోను తో గృహ నిర్మాణం చేపట్టవచ్చని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. లీగల్ గా ఈ వెంచర్ కు అన్ని పర్మిషన్లు ఉన్నాయని అన్ని సదుపాయాలతో ఈ వెంచర్ గజ్వేల్ లో ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఇక్కడ ఫ్లాట్, విల్లాస్ కానీ, బుక్ చేసుకుంటే అన్ని విధాల భద్రత ఉండి, రాబోయే రోజు ల్లో ఇన్వెస్ట్మెంట్ రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పి హెచ్ ఆర్ ఎంక్లేవ్ యజమాన్యం సామాన్యులకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా 175, 200, 250 చదరపు గజముల ఫ్లాట్స్ చేశారు. 100 శాతం వాస్తు డిజైనింగ్ వెంచర్. నాణ్యత లోపం లేకుండా పూర్తి నాణ్యతతో రోడ్లు, అండర్ డ్రైనేజీ సిస్టం,పార్క్, ఎలక్ట్రిసిటీ పుట్ పాత్, ఓపెన్ జిమ్, బాస్కెట్ బాల్ కోర్ట్, సౌకర్యాలతో పీహెచ్‌ఆర్ ఎంక్లేవ్ నిర్మాణం చేపట్టారు. ప్రజ్ఞాపూర్ నుండి పీహెచ్‌ఆర్‌కు ఐదు నిమిషాల్లో చేరుకోవచ్చు. హైదరాబాద్ నుండి 30 నిమిషాల్లో గజ్వేల్ రింగ్ రోడ్ మీదుగా ఈ వెంచర్కు వచ్చే సదుపాయం ఉంది కరీంనగర్, తూప్రాన్, చేగుంట రోడ్డులకు చేరువలో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో రేరా అప్రూవల్ తో ప్రారంభమైన ఏకైక వెంచర్ పి హెచ్ ఆర్.పదుల సంఖ్యలో వెంచర్లు ఉన్న రేరా పరిమిషన్ ఇప్పటివరకు లేదన్నారు.ప్రస్తుతం ఫ్లాట్స్, విల్లాస్ నిర్మాణం కాబోతున్న ఈ వెంచర్ డెవలప్మెంట్ కు మారుపేరుగా మారనుంది. సిద్దిపేట, హైదరాబాద్ హైవే లో అపార్ట్మెంట్స్ వెంచర్లు రెండో మూడో ఉన్న వాటిని తలదన్నే విధంగా అధిక డెవలప్మెంట్ తో లగ్జరీ విల్లాస్ ను ఇక్కడ నిర్మించబోతున్నారు. ఇప్పటికే పలువురు రియల్ ఎస్టేట్ రంగం ప్రముఖులు రేరా అప్రూవల్ అనగానే పి హెచ్ ఆర్ వెంచర్ను చూసేందుకు వస్తున్నారు. వెంచర్ల ఫ్లాట్స్ బుకింగ్ లు ప్రారంభమయ్యాయి. ఫ్లాట్స్ బుక్ చేసుకునేవారు గజ్వేల్ సీఎం మినీ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా పిఎస్ఆర్ కాంప్లెక్స్ ఆఫీసులో సంప్రదించవచ్చు. యజమాన్యం పి.రాంరెడ్డి, పి.సంజీవ రెడ్డి, బిల్డర్, మేనేజింగ్ డైరెక్టర్ టి.వెంకట్ రెడ్డి ఈ నిర్మాణాన్ని గజ్వేల్ లో ప్రారంభించారు. సామాన్య ప్రజల కోసం అన్ని హంగులతో పీహెచ్ ఆర్ ఎంక్లేవ్ ను తీర్చిదిద్ది అందజేస్తామన్నారు.

ఇసుక అక్రమ డంపులపై అధికారుల దాడులు

17 లారీల ఇసుక నిల్వలు సీజ్



నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేటలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులపై మైనింగ్, రెవెన్యూ అధికారులు శనివారం దాడులు చేశారు. శనివారం నవతెలంగాణ పత్రికలో 'అడ్డదారిలో ఇసుక దందా' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి ఇసుక అక్రమ దందాపై కొరడా ఝుళిపించారు. సరైన పత్రాలు లేని కారణంగా ముగ్గురు వ్యాపారుల నుంచి 17 లారీల ఇసుకను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ స్వప్న మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నిలువ చేశారనే సమాచారం మేరకు దాడులు చేశామని తెలిపారు. ముగ్గురు వ్యాపారుల దగ్గర సరైన పత్రాలు లేకుండానే నిల్వ చేశారని తేలింది అన్నారు. వ్యాపారులు పాత అనుమతి పత్రాలను చూపుతున్నారని, అవి చెల్లవని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్‌గానీ, మైనింగ్ అధికారుల అనుమతులుగానీ లేకుండా ఇసుకను నిలువ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అక్రమంగా నిలువ చేసిన 17 లారీల ఇసుకను సీజ్ చేశామని, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపి, తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో మైనింగ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ దినేష్ తో పాటు మైనింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

విద్యుత్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17 నుంచి సమ్మెకు దిగుతున్నట్లు టీఎస్ పిఈ జెఎసి నాయకులు వీరభద్రయ్య, గంగాధర్, చంద్రారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్ ఈ కార్యాలయం వద్ద సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం వల్లే తాము సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. వేతన సవరణ చట్టం 2022 ను అమలు చేయాలని, 1999-2004 ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ అమలు, రాష్ట్రంలో 23,660 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించిన ఇంతవరకు వారికి జీతాలు పెంచకపోవడం, పర్మనెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ రాకపోవడంతో కేవలం ఆర్టిజన్లుగానే గుర్తించబడి ఇబ్బందులకు గురవుతున్నరని, వెంటనే డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలోతెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 ద్వారా రూపొందించిన తెలంగాణ మున్సిపాలిటీ (అసెస్మెంట్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ రూల్స్) 20:20 ప్రకారం కనీస రేట్ అఫ్ టాక్స్ ను ప్రతిపాదించారు.పట్టణంలో నీటి సరఫరా లో సమస్య ఉన్న ప్రాంతాలలో నివారణ చర్యలు తీసుకోవడం పై చర్చించారు.అలాగే కుడి చెరువు సమీపంలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పై చర్చించారు. అభివృద్ధిలో భాగంగా పట్టణంలో జరుగుతున్న వివిధ పనుల గూర్చి సమీక్షించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి,కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, జుబేదా ఖాతూ న్, ఉడుముల ఇన్నమ్మ ,సందుల సురేష్, తుమ్మలపల్లి లీల,ముస్త్యాల తార,పచ్చిమడ్ల సతీష్, కోఆప్షన్ సభ్యులు అంజనీదేవి పాల్గొన్నారు.

మిషన్ భగీరథకు బీటలు

- ప్రారంభం కాకుండానే కూలిపోయే స్థితిలో ట్యాంక్
- జాడేలేని భగీరథ అధికారులు



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం రాష్ట్రవ్యాప్తంగా ఉరుకులు పెడుతుంటే.. అక్కన్నపేట మండలంలో మాత్రం నెమ్మదించింది. భగీరథ నీటి కోసం ఎదురుచూస్తూ ఏండ్లు గడుస్తోంది. కట్టిన ట్యాంకు ప్రారంభానికి నోచుకోకుండానే కూలిపోయే దశకు చేరుకుంది. నీళ్లు అందకపాయె, మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోరాయె. కనీసం ఈ వేసవిలో నీరు అందుతుందని ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. ఈ వేసవిలోనైనా మిషన్‌భగీరథ నీటితో దాహం తీరేనా అని స్థానికులు అంటున్నారు. అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మించి సంవత్సరాలు గడుస్తోంది. ఇప్పటికీ ఊర్లోకి నీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు ఎప్పుడెప్పుడు వస్తుందా అని కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. ఎండకాలంలో నీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్యాంకు నిర్మాణం చేశారు. దాన్ని ప్రారంభించడం మర్చిపోయారు. నాణ్యత లేకుండా నిర్మించిన ట్యాంకు ప్రస్తుతం కూలిపోయే దశకు చేరుకుంది. ఇప్పటికే దానికి వేసిన మెట్లు అన్ని బీటలువారి కూలిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

నీళ్లు లేక ఇబ్బందులు



మేము ఇల్లు కట్టుకున్నప్పటి నుంచి మాకు గ్రామపంచాయతీ నల్ల కూడా ఇవ్వలేదు. మిషన్ భగీరథ నీళ్లయినా వస్తాయనుకుంటే అవీ రావట్లేదు. మా ఇంటి ముందు నుంచే నీళ్ల వేరే ఊరికి వెళ్తున్నాయి. మాకు నీళ్ల సప్లై లేదు. ఎండాకాలం ఇబ్బంది అవుతుంది. జర నీళ్ల ఇప్పియ్యురి సార్..

- బదనాపురం రమేష్, గౌరవెల్లి గ్రామస్తుడు

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం అద్భుతం



నవతెలంగాణ-తొగుట

తక్కువ సమయంలో ఇంత పెద్ద ప్రాజెక్టును నిర్మాణం చేయడం అద్భుతం అని ఢిల్లీ నేషనల్ మీడి యా ప్రతినిధులు బృందం అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం మల్లన్నసాగర్ ప్రాజెక్టు వారు పరిశీలించారు. నిర్మాణం చేసిన విధానం అధికారు లు వారికి వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని లిఫ్ట్ చేసుకుంటూ గోదావరి నది, పంపుహౌ జ్ లోకి కెనాల్, సొరంగం ద్వారా నీటిని తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ సిస్టం ద్వారా తెలంగా ణ రాష్ట్రంలో ప్రాజెక్టు లను నిర్మించడం వల్ల బూమి లో నీటి శాతం పెరిగిందన్నారు. వ్యవసాయ దారు లకు నీరు పుష్కలంగా లభిస్తుందని తెలిపారు. రైతులు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వరి పంటలు సాగు చేస్తున్నారని వివరించారు. దేశంలోనే తెలం గాణ రాష్ట్రం ఎక్కువ వరి పంటలు పండిస్తున్నా రాష్టాంగా పెరు సాధించు కుందని తెలిపారు.ప్రాజె క్టు డిజైన్ నీటి విధానం గుర్తించి పూర్తిగా వివరించారు.అనంతరం జాతీయ మీడియా ప్రతినిధుల బృందం హర్షం వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో ఇంత పెద్ద ప్రాజెక్టును నిర్మా ణం చేయడం ఎంతో గొప్ప విషయం అని ఢిల్లీ నేషనల్ మీడియా ప్రతినిధులు బృందం అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈఈ సాయి బాబా, వెంకటేశ్వరరావు, ఏఈ కిరణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
ఆదివారం 16 ఏప్రిల్ 2023



చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-రామచంద్రాపురం

వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ చౌరస్తాలో రామచంద్రాపురం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం మూలంగా.. ఎండలు ఎక్కువగా ఉన్నాయని, బయటకు వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ కురుమ, ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇప్పేపల్లి సొసైటీలో నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో ఇంటిపోరు మొదలైంది. ముఖ్య నాయకులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో పార్టీకి చెందిన సొసైటీ చైర్మెన్‌పై సొంత పార్టీ వారే అవిశ్వాసం పెట్టె పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ఇప్పేపల్లి సొసైటీ ఎన్నికలు గతంలో జరిగినప్పుడు.. చైర్మెన్ పదవి కోసం బీఆర్ఎస్‌కి చెందిన కిషన్ పవార్, మచ్చేందర్‌ల మధ్య పోటీ నెలకొన్నది. దీంతో ఇద్దరు చెరో రెండున్నర ఏండ్లు పదవిని చేపట్టాలని అప్పుడు పార్టీ పెద్దలు నిర్ణయించి.. మొదటగా కిషన్ పవార్, తరువాత మచ్చేందర్ పదవీ చేపట్టాలని ఒప్పందం కుదిరించారు. అయితే ముందుగా పదవిని చేపట్టిన కిషన్ పవార్ ఒప్పందం ప్రకారం రెండున్నర ఏండ్ల పదవి కాలం గడిచి ఆరు నెలలు గడుస్తున్నా.. రాజీనామా చేయలేదు. ఈ విషయంలో పార్టీ పెద్దలు కిషన్ పవార్‌ను ఒప్పించకపోవడంతో మచ్చేందర్ అవిశ్వాసం వేశారు. జిల్లా కో ఆపరేటివ్ అధికారికి మచ్చేందర్ ఆధ్వర్యంలో 9మంది డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మానం అందజేయగా, శనివారం అవిశ్వాస తీర్మానం పై ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి అనుకూలంగా 9మంది ఓటేయగా అవిశ్వాసం నెగ్గింది. చైర్మెన్ పదవికి ఎన్నికను ఈ నెల 17న అధికారులు నిర్వహించనున్నారు.

నెలరోజుల పాటు బైక్ మెకానిక్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ పురుషులకు 2023 మే2 నుండి మే 31 వరకు(నెలరోజుల పాటు) బైక్ మెకానిక్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు ఎస్‌బిఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేవలం 30 రోజుల్లో(ఇంజిన్ రిపేర్, ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టమ్‌తో సహా) బైక్ మెకానిజం నేర్పిస్తారన్నారు. 18 నుంచి 45 ఏండ్లలోపు వయస్సు ఉన్నవారు అర్హులన్నారు. వారికి ఉచిత భోజన, వసతితో పాటుగా ఉచితంగా యూనిఫామ్ ఇచ్చి శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు టూల్ కిట్‌ను ఉచితంగా అందజస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమరేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పదో తరగతి మెమో జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఈనెల 29లోగా సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో నేరుగా సంప్రదించవచ్చన్నారు. 10 వ తరగతి చదవని వారు కూడా నేర్చుకోవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు 9490103390, 9490129839 నెంబర్‌లో ఉ. 10గంటల నుండి సా. 5:00 గంటల లోపు సంప్రదించవచ్చని తెలిపారు.

భూసారా పరీక్షలకు ఇదే అనువైన సమయం



నవతెలంగాణ-జహీరాబాద్

భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఇదే సరైన సమయమని కెవికె శాస్త్రవేత్త ఈ స్వామి అన్నారు. జహీరాబాద్ మండ లంలోని శేఖపూర్‌తండా, జామ్లాయి తాండా రైతులకు శనివారం పలు విషయాలను వివరించారు. ప్రతీ రైతు తమ పొలం నుంచి మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. దానికి అనుగుణంగానే ఎరువులు వాడితే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. మన భూమిలో తగినంత సేంద్రీయ కార్బణం ఉన్నపుడే పంటలన్నీ పోషకాలను తీసుకోవడానికి వీలుంటుందన్నారు. మట్టి నమూనాలు పొలం నుంచి ఎలా సేకరించాలి అనే విషయాలను పోస్టర్ ద్వారా వివరించారు. ఆ తర్వాత డీడీఎస్ సూపర్‌వైజర్ చుక్కమ్మ సాంప్రదాయాంగా విత్తనాలు నిలువ చేసుకొనే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో డ్రయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గోపులారం కలాన్‌లో రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన పనులకు మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పీటసీ సభ్యురాలు మీనాక్షి, శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ్ కి నేత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో.. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హయాంలో నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు అవుతున్నాయన్నారు. వారి హయాంలోనే ప్రతీ గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నవనీత, సర్పంచ్ కీర్తికుమారి, సీనియర్ నాయకులు సిద్దయ్య, భాగన్న, అంజి, పంచాయతీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారమే కిషన్ పవార్‌ను అవమానపరుస్తున్నారు

నవతెలంగాణ-జహీరాబాద్

ఇప్పేపల్లి పీఏసీ చైర్మెన్ కిషన్ పవార్‌ను ప్రణాళిక ప్రకారమే అవమానపరుస్తున్నారని లంబాడా జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ ఆరోపించారు. జహీరాబాద్ నియోజ కవర్గంలోని 54 తాండాల్లో గల గిరిజన ఏకైక నాయకుడు.. రాజకీయాల్లో అనుభవం ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిషన్ పవార్‌ను పదవి నుంచి తొలగిస్తే.. 54 తాండాల గిరిజనులను అవమానపరిచినట్టే అన్నారు. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని లంబాడ జేఏసీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.

ఘనంగా సీఐ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, యువకులు, మండల నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సీఐ సర్కిల్ కార్యాలయంలో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.. ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ తినిపిస్తూ శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్, ఆయా గ్రామాల నాయకులు, సర్పంచ్ల ఫోరం వైస్ ప్రెసిడెంట్ పీటర్ రాజు, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, దేవదాస్, యువకులు సందీప్, జుబేర్, షాకీర్, నాగేందర్, న్యాల్కల్ మండల రిపోర్టర్ సిద్దు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ర్యాలీని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీ జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికి ఉత్సవ కమిటీ నాయకులు కాషాపగా ఇమ్మయ్య, పంబాల దుర్గాప్రసాద్, బంగారు కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రావ ాల, సంగారెడ్డి పట్టణం నుండి స్వచ్ఛందంగా వచ్చి పెద్ద ఎత్తున ర్యాలీ జయప్రదం చేసి నూతన చరిత్రకు నాంది పలికిన ప్రతి ఒక్కరికి, వివిధ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిని శ్రీకాంత్, రమణి అనిల్, ఏరోళ్ల పోచయ్య, ప్రవీణ్ సంచుల, విద్య సాగర్, రమణి అశోక్, పొట్టిగాళ్ల మోహన్, దామగాళ్ల మురహరి, దేవదాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

610 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ నుంచి గుజరాత్ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న పౌరసరఫరాల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు పట్టుకు న్నారు. సివిల్ సప్లై ఉప తహసిల్దార్ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో రేషన్ వినియోగదారుల నుంచి తక్కువ ధరకు సేకరించిన బియ్యాన్ని గుజరాత్ రాష్ట్రానికి తరలిస్తుండగా.. శనివారం మధ్యాహ్నం సమయంలో రుద్రారం బోదుపూర్ దాబా జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న రెండు లారీల పై సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. రెండు లారీల్లో ఉన్న 610 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు లారీలను సీజ్ చేసి అనంతరం సివిల్ సప్లయి గోదాంకు తరలించారు. బియ్యం విలువ సుమారు రూ.7,72,000 ఉంటున్నట్టు చెప్పారు. బియ్యం యజమాని మహమ్మద్ సల్మాన్, లారీ యజమానూలు భవేష్ పాలన్, సమ్మద్ మహమ్మద్, లారీ డ్రైవర్ మక్వాన రాజు భాయ్, క్లీనర్ సమథ్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి.. నేడు బంగారు తెలంగాణ సాధనలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అండగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్‌చెరులో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్లీనరీ, టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర మహాసభల విజయవంతం కావటానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, రాష్ట్ర నాయకులు రమణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా, మెమొంటోతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేయడంతో పాటు, దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే 100 మంది జర్నలిస్టులకు రూ.15 లక్షల విలువైన ఆరోగ్య భద్రత కార్డులు అందించడంతోపాటు, ఇళ్ల స్థలాలను సైతం అందించబో తున్నట్టు తెలిపారు. అదేవిధంగా పటాన్‌చెరు పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులు చేపట్టబో తున్నట్టు తెలిపారు. సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో వాస్తవమైన వార్తలు అందించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని కోరారు. జాతీయ మహాసభలకు పటాన్ చెరును వేదికగా ఎంపిక చేసుకొని సభలను విజయవంతం చేయడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులు చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా, నియోజకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

పులి కాదు.. హైనా



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బొడిశెట్టిపల్లి గ్రామంలో పులి సంచరిస్తున్నదని గ్రామస్తులు భయాందోళనకు గురైన విషయం విధితమే. అయితే అది పులికాదని.. దుమ్ముల గొండి (హైనా) గా అటవీ శాఖ అధికారులు తేల్చారు. హైనా జంతువు పులిని పోలివుండి రాత్రి వేళలో సంచరిస్తున్న దన్నారు. ఈ జంతువు మాంసాహారి అని.. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పుడు ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులను గురి చేయొద్దని హెచ్చరించారు. అయితే హైనాని బంధించి తీసుకెళ్లాలని.. ఆ జంతువుకు వేటాడే లక్షణం ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. బంధించలేని పక్షంలో తమ పశువులను రక్షించుకోవడం కష్టంగా మారుతుందని అటవీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

హార్టెక్స్‌లో టీఆర్టీయూసీ ఘన విజయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలోని హార్టెక్స్ రబ్బరు పరిశ్రమలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో టీఆర్టీయూసీ ఘన విజయం సాధించింది. ఈ ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో మొత్తం 704 ఓటర్ల ఉండగా 645 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో టీఆర్టీయూసీ యూనియన్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డికి 380 ఓట్లు, ఐఎన్టియుసి అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డికి 196, బీఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డికి 69 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో 184 ఓట్ల మెజారిటీతో టీఆర్టీయూసీ యూనియన్ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి గెలుపొందారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన హార్టెక్స్ పరిశ్రమ స్టాఫ్ అండ్ వర్కర్స్‌కి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో విజయాన్ని అందించిన కార్మికులకి మెరుగైన వేతన ఒప్పందంతో పాటు, కార్మికుల హక్కుల కోసం పోరాడి, కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కౌన్సిలర్ చంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,దీనానాథ్, వెంకటయ్య, రాజగోపాల్, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, చక్రపాణి, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేత





నవతెలంగాణ-మెదక్‌డెస్క్, జోగిపేట, హత్నూర

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీ నుంచి చేపట్టనున్న సమ్మె నోటీసులను ఆందోల్ ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపిఓ స్వాతిలకు, వట్‌పల్లి ఎంపీడీఓకు, హత్నూర ఎంపీడీవో శారదా దేవికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వేర్వేరుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషన్ కాలపరిమితి నాలుగేండ్ల గడువు ఈనెల 11తో ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు వినతి చేసినా కాలయాపన చేస్తూ వస్తున్నదన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నం దున సమ్మెకు వెళ్లాలని నిర్ణయం చేసినట్లు తెలిపారు. వట్‌పల్లిలో పంచాయతీ కార్యద ర్శుల యూనియన్ నాయ కులు బుచ్చయ్య, అందోల్‌లో జూనియర్ పంచాయతీ కార్య దర్శులు వినీత్, నర్సింహా గౌడ్, కృష్ణ, సాయిలు, లింగా గౌడ్, పవన్, రాము, నాగరాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికే స్వచ్ఛ సర్వేక్షన్



నవతెలంగాణ-రామచంద్రాపురం

జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులతో శనివారం ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ కాలనీని అన్ని విషయాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా అన్ని శాఖల అధికారులు ప్రతిరోజు ఉదయం రెండు కాలనీలలో పర్యటిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమైతే అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. 14 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతీ అధికారి నిబద్ధతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజులకు ఒకసారి తానే ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేదని తెలిపారు. ఈ సమావేశాల్లో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, వివిధ శాఖల అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశ్రమ వద్దంటు 9వ రోజు ధర్నా



నవతెలంగాణ-హత్నూర

పరిధిలోని వడ్డేపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 529ఎఎ/1లో గల 13 ఎకరాల భూమిలో సురభి ల్యాబోరెటరిస్ కాలుష్య పరిశ్రమ నిర్మాణం వెంటనే ఆపాలని స్థానికులు చేస్తున్న ధర్నా శనివారానికి 9వ రోజుకు చేరింది. కాగా ఈ ధర్నాకు వివిధ గ్రామాల రైతులు సర్పంచులు, ఎంపీటీసీలు సంఘీభావం తెలిపారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల రైతులకు వ్యతిరేకంగా సురభి ల్యాబోరెటరిస్ పరిశ్రమ యాజమాన్యం చేపట్టిన నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కాలుష్య పరిశ్రమ నెలగొల్పడంతో చుట్టుపక్కల పంటలు పండించుకోలేని దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరి శ్రమ నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణం ఆపే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, నాయినేని చంద్రశేఖర రావు, గ్రామ పెద్దలు హనుమంతరావు, జగదీశ్వర్ రావు, వెంకట్రావు, కిషన్రావు సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి
- ఒపటి నుంచి నిరవధిక సమ్మె.
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకెపి వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ రేపటి(సోమవారం) నుంచి నిరవధిక సమ్మె చేయనున్నామని.. ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఐకెపి వీవోఏల జిల్లా కమిటీ సమావేశం శనివారం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు గత 19 ఏండ్లుగా ప్రభుత్వానికి అనేక రకాల పనులు చేస్తున్నా.. వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేదన్నారు. ప్రభుత్వ సమావేశాలు జయప్రదం చేయడంలో వీరి పాత్ర కీలకమన్నారు. నెలకు రూ.3,900 వారి కుటుంబం పోషణ ఎలా సాగుతుందని ప్రశ్నించారు. కాబట్టి వారిని వెంటనే సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వివో ఏలు సమ్మెలకు వెళ్తున్నారని.. జిల్లాలో సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఓల సంఘం జిల్లా నాయకులు ముస్తఫా, మల్లయ్య అనిత ఆంజనేయులు, ప్రవీణ్, భాగ్యలక్ష్మి సుధాకర్, సంజీవ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ఝరాసంగం : ఐకెపి వీవోఏల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మెను చేపట్టనున్నట్లు మండల వివో ఏలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఐకెపి కార్యాలయంలో అకౌంటెంట్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐకెపి ఉద్యోగులను సెర్పు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. పదిలక్షల సాధన బీమా, జీవిత బీమా కల్పించాలన్నారు. సెర్ప్ నుంచి తమకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఐకెపి అధ్యక్షురాలు ఎం పద్మరాణి, మరియమ్మ, వసంత, స్వరూప నాగరాణి, మహమ్మద్ సిరాజుద్దీన్ సోఫీయోద్దీన్, రాజు తదితరులున్నారు.

కులమతాలకతీతంగా సాయం చేస్తా



నవతెలంగాణ-న్యాల్‌కల్

కులమతాలకతీతంగా మండలంలోని అన్ని గ్రామాల్లో తనవంతు సాయం చేస్తానని జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ అన్నారు. మండలంలోని హద్నూర్ గ్రామంలో గల ఈస్టర్ గుట్ట వద్ద నిర్వహిస్తున్న 23వ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరోస్తావాల కోసం తనవంతు సాయంగా రూ.15,000 అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు తనవంతు సాయం చేస్తూ.. మండలాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరోస్తావాలకు విచ్చేసే భక్తుల కోరికలు నెరవేరాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఈస్టర్ గుట్ట అభివృద్ధికి మరింత సాయం చేస్తానన్నారు. సర్పంచ్ వీరమణి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ స్వామిదాస్,సర్కిట్ పాస్టర్ రాజారావు, పాస్టర్లు స్వామిదాసు, నర్సిములు,నిర్వాహకులు నర్సిములు, శామ్యూల్, లెమెన్,యూత్ మెంబెర్స్ సునీల్, సలోమాన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కిజర్ యాఫై

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామంలో గల మజీద్ ఆవరణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు కిజర్ యాఫై పాల్గొన్నారు. ముందుగా ఆయనకు ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అందరితో కలిసి ప్రార్థనలు చేసి.. అల్లా దీవెనలతో రంజాన్ మాసంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కాగా ముస్లిం సోదరులు పండ్లతో రోజాను వదిలేశారు. తదన ంతరం కిజర్ యాఫైను రేజింతల్ మైనార్టీ యువకులు శాలు వాతో సన్మానించారు. హద్నూర్ గ్రామ పెద్దలు మక్సూద్ అలీ సాబ్, ఆసిఫ్, యువ నాయకులు మొహ్మమద్ ఆసిఫ్, నసీర్, జుబేర్, ఆరిఫ్, హద్నూర్ గ్రామ ముస్లిం సోదరులు ఉన్నారు.

అధ్వానంగా రోడ్లు.. ప్రయాణీకులకు పాట్లు

- రేజింతల్ ఆలయానికి వెళ్లే రోడ్డుపై కంకర తేలి ప్రయాణీకులకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన రేజింతల్ సిద్ధి వినాయక ఆలయానికి నిత్యం భక్తులు వస్తుంటారు. సంకట చతుర్థి లాంటి ప్రత్యేక రోజుల్లో ఈ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ ఆలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తేల డంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం నుంచి బర్దిపూర్ వరకు పూర్తిగా 8 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి ఆలయానికి ఈ రోడ్డుగుండా వచ్చే భక్తులు నరకయాతన పడాల్సి వస్తోంది. దీనికితోడు గతంలో కురిసిన వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. అయితే ఐదు దేవస్థానా లకు ఈ రోడ్డు ద్వారానే భక్తులు వెళ్తుంటారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ గుంతలతో ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు.. వాహనాలు తొందరగా పాడవుతున్నాయని ప్రయాణీకులు వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల బాగు చేయాలని కోరుతున్నారు.

వెంటనే రోడ్డు బాగు చేయాలి



రేజింతల్ ఆలయానికి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ రోడ్డు ద్వారానే వచ్చి వెళుంటారు. కానీ వారు రోడ్డు గురించి పట్టించుకోవడం లేదు. కంకర తేలిన ఈ రోడ్డు వెళ్లడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలి.

\- ప్రభాకర్ చారి, రేజింతల్



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ బీమా

ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్ పార్టీ బీమా అండగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి అన్నారు. శనివారం కొల్చారం మండలం సంగాయపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా చెక్కులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన బ్యాగరి సుధాకర్, దాకే గోపాల్, బద్రి గంగారాంలు ఇటీవల వివిధ ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సీఎం కేసీఆర్ రూ.2లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ (గజిని), కౌడిపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామాగౌడ్ దితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

నవతెలంగాణ-నార్సింగి



మండలంలో కొనసాగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు ఆరోపనలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని అంతా ఏకతాటిపై ఉన్నామన్నారు. ఇతర పార్టీలకు చెందిన కొందరు పార్టీని అప్రతిష్ట పాలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని, వాళ్ళ ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. తమకు మండల అభివృద్ధి ముఖ్యమని, దాని కోసం తాము అందరితో కలిసి, ఎవ్వరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి పనులు ఆగవన్నారు. ఆరోపణలు చేస్తున్నవారు ఇకనైనా తమ ఆత్మవిమర్శ చేసుకుని అభివృద్ధి పనులలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మైలారం బాబుతో పాటు మాజీ సొసైటీ చైర్మన్ తౌర్య నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరీ రాజేష్, పార్టీ సీనియర్ నాయకుడు గణేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ మేనేజర్‌కు వీడ్కోలు

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ బదిలీపై యూపీ సెంట్రల్ బ్యాంక్ వెళ్లారు. నూతనంగా మేనేజర్ బాధ్యతలు చేపట్టిన కృష్ణ చైతన్యను బదిలీపై వెళ్తున్న సునీల్ కుమార్‌ను మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, గ్రామస్తులందరూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈస్ట్ గోదావరి నుంచి బదిలీపై కల్వకుంట సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టినట్టు వారు తెలిపారు.

మొక్కల పెంపకం సంతృప్తికరం

జడ్పీ సీఈవో

నవతెలంగాణ- కొల్చారం



జాతీయ రహదారికి ఇరు పక్కల మొక్కల పెంపకం సంతృప్తి కరమని జడ్పీ సీఈవో శైలేష్ అన్నారు. శనివారం కొల్చారం మండలంలోని రాంపూర్, పోతం శెట్టిపల్లి గ్రామాల్లోని జాతీయ రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా రోడ్డుకు ఇరువైపులా పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీటి సౌకర్యం కల్పిస్తూ సంరక్షించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో గణేశ్ రెడ్డి, ఏపీవో మహిపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రంజాన్ కిట్లు పంపిణీ చేసిన మాజీ చైర్మన్

నవతెలంగాణ-మెదక్ టౌన్



రంజాన్ మాసం అతి పవిత్రమైన మాసం ఉపవాస దీక్షలతో వారి భక్తిని చాటడం చాలా గొప్ప విషయం అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సీఎం కేసీఆర్ మైనారిటీ ప్రజలకు సకల సదుపాయాలతో కూడిన ఒక బోర్డ్ ఏర్పాటు చేసి వారి సమస్యలను దాని దృష్టికి తీసుకువచ్చేలా ఏర్పాటు చేశారన్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అలాగే వారి పండుగలకు ఏ ఒక్కరు కూడా నిరాశ చెందకుండా అర్హులైన పేదలకు రంజాన్ గిఫ్ట్ బట్టలను, విందును ఏర్పాటు చేసి అన్ని రకాలుగా అండగా ఉంటున్నారన్నారు. స్థానిక 15, 30 వార్డులలో రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, వార్డు సభ్యులు, యూత్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి రావాలి

మండల వైస్ ఎంపీపీ విశ్వంబర్ స్వామి

నవతెలంగాణ-చిలిపిచేడ్



చిలిపిచేడు మండల సిరిపురం బుచ్చమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి కోరారు. శనివారం నాడు ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు టీఆర్ఎస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంలో టిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.

మృతుడి కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో గ్రామానికి చెందిన గొట్టిపర్తి బాలా గౌడ్ (38) గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ బాలా గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదగిరి, భరత్ పాల్గొన్నారు

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ డెస్క్



కౌడిపల్లి మండలం కొత్తచెరువు తాండాలు సేవాలాల్ మహారాజ్ భూమి పూజలో ఎమ్మెల్సీ మల్లేశం, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ ఎస్టీల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాక లంబాడి తండాలో అభివృద్ధి దిశగా సీసీ రోడ్డు పనులతో ముందంజలో ఉంచారన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గుడి నిర్మాణంకు రూ.10 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. గిరిజన బీద ప్రజలకు ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం మరో రూ.10 లక్షలతో ఫంక్షన్ హాల్, గుడి ఆవరణలో వసతి ఏర్పాటు కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ దశరథ్ నాయక్, దన్ సింగ్, ఎంపీపీ రాజు, జెడ్పీటిసి కవిత, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామా గౌడ్, సర్పంచ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

108 వాహనంలో గర్భిణీ ప్రసవం

మగ శిశువు జననం, తల్లి బిడ్డ క్షేమం

నవతెలంగాణ-బెజ్జంకి



మేరుగైన చికిత్స కోసం108 వాహనం లో తరలిస్తున్న క్రమంలో గర్భిణీ ప్రసవించిన సంఘటన మండల పరిధిలోని వీరాపూర్ శివారులో చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట గ్రామా నికి చెందిన గర్భిణీ మహిళ పురుషోత్తం అఖిలను ప్రసవం కోసం 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తున్న క్రమంలో పురుటీ నొప్పులతో బాధపడుతూ వీరాపూర్ గ్రామ శివారులో 108 వాహనంలో ప్రసవించింది. మగ శిశువుకు జన్మనివ్వగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు 108 సిబ్బంది తెలిపారు.

వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలి

నవ తెలంగాణ- గజ్వేల్



వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం సప్తాదశ 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం 3వ రోజు వసంతోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి శ్రీ వేంకటేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ అధ్యక్షులు బుక్క రమేష్ దంపతులను, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, బొగ్గుల చందు, శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నంగునూరు విజయలక్ష్మి సత్యనారాయణ, డైరెక్టర్లు,శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, నాయకులు రాజారామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలు ఇప్పించండి సారూ

ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి బెదిరింపులు ఆపండి

నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలంలోని పులిమామిడి కిస్టాపూర్ గ్రామంలో రాములు పంతులు వద్ద సర్వే నెంబర్ 10లో సుమారు 4 ఎకరాల భూమిని అప్పటి రోజుల్లో రూ,4000లు చెల్లించి కొనుక్కున్నామని కిష్టాపూర్ గ్రామ లబ్ధిదారులు శనివారం విలేకరుతో తెలిపారు. దీనికి సంబంధించి ఇల్లు కట్టుకొని ఇప్పటికి 40 సంవత్సరాలు గడుస్తున్నాయని, కరెంట్ బిల్లు, కొంతమందికి, ఇంటి పన్ను కూడా వచ్చిందన్నారు. మరి కొంతమందికి రాలేదని లబ్ధిదారులు తెలియజేశారు. ఇదే గ్రామానికి చెందిన ఆళ్ల నరసింహారెడ్డి, బాలిరెడ్డిలు, మా ఇళ్లకు పట్టాలు రానివ్వకుండా, ఇంటి పన్ను కట్టనీయకుండా, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్‌కు విషయం చెప్పి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆలయం పేరిట ప్రతాపరెడ్డి వద్ద రూ, పదివేలు, కిష్ట గౌడ్ రూ, 20,000, రాములు నాగమణి వద్ద రూ, 40,000 ఇలా అందరి వద్ద డబ్బులతో పాటు, రేషన్ బియ్యాన్ని కూడా కాజేశారన్నారు. వేణుగోపాల స్వామి ఆలయం పేరుతో కనీసం రసీదు ఇవ్వకుండా, ఇదే కాక ఈ డబ్బులు ఇవ్వకుంటే మీకు ఇ ళ్ళ పట్టాలు ఎలా వస్తాయో అని బెదిరించాడని తెలిపారు. కొత్తగా ఎవరైనా ఇళ్ల నిర్మాణం చేపడితే గ్రామపంచాయతీ పరిమిషన్ ఉంటే చాలు, కానీ ఇ క్కడ ఆళ్ల నరసింహారెడ్డి ఎండోమెంట్ అధికారి శ్యామ్ కు ఫోన్ చేసి వారి వద్దకు వెళ్లి బెదిరించమని, నిర్మించుకునే ఇల్లు గుడి ఆలయం పరిధిలోకి వస్తాయని ఆయనతో చెప్పించాడు, బెదిరించాడు ,ఫోన్లో ఎండోమెంట్ అధికారి శ్యామ్‌ను వివరణ కోరగా తనకేం తెలవదంటూ గ్రామ నరసింహారెడ్డికే తెలుసంటూ మాట దాటవేశారన్నారు. కరెంట్ బిల్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సర్టిఫికెట్, కొంతమందికి పాత డేట్‌లో ఉన్న ఇంటి పన్ను ఉన్నాయి, అయితే 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వం ఏప్రిల్ నెల చివరి వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోమని ఉత్తర్వులు జారీ చేసింది. ఆన్లైన్లో



ఇంటి పన్ను 2020 వరకు అడుగుతుండడంతో పంచాయతీ అధికారులు తమకు ఇంటి పన్ను ఇవ్వడం లేదని, సర్పంచి సైతం నరసింహారెడ్డి మాటనే వింటూ మమ్మల్ని పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ఇళ్ల పట్టాలను తమకు వచ్చేలా చూడాలని, ఇల్లు కట్టుకోవడానికి మంజూరు పత్రాలను గ్రామపంచాయతీ నుంచి ఇప్పించాలని, ఇంటి పన్ను ఎంతైనా గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని, తమ మొర ఆలకించకుంటే ఆత్మహత్యే శరణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కల దశరథం, నారాయణరెడ్డి, సిద్ధ గౌడ్, కురుమ స్వామి, మల్లేష్, ఎల్లం, రత్నమ్మ, లలిత, మన్నెమ్మ, ప్రమీల, తదితరులు ఉన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

సీపీఎస్ రద్దుకై నేడు ప్రదర్శన

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు మద్దతుగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదిన ఆదివారం సంగారెడ్డిలోని ఐబీ అతిథి గృహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు స్నితప్రజ్ఞ, సీహెచ్.రాంచందర్, కె.శ్రీకారంత్, వరప్రసాద్‌లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు. అదే విధంగా తమ సమస్యల సాధన కోసం జూన్ రెండో వారంలో డివిజన్ల వారీగా సదస్సులు పాత పెన్షన్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై మొదటి వారంలో పాత పెన్షన్ సాధన సంకల్ప బస్సుయాత్ర, ఆగస్టు 23న హైదరాబాద్ కేంద్రంగా పాత పెన్షన్ సాధన కోసం రాజకీయ రణరంగ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న ఢిల్లీలో పెన్షన్స్ శంఖ్ నాథ్ నిర్వహించే వివిధ కార్యక్రమాలకు మద్దతు తెలపాలన్నారు. సీపీఎస్ రద్దు కొరకు జరిగే ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు.

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని టీఎస్‌సీపీఎస్ ఈయు మెదక్ జిల్లా సమన్వయకర్త కర్రొల్ల దేవయ్య అన్నారు. సి.పి.ఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్



16న మెదక్ లో జరిగే పెన్షన్ ర్యాలీలో పాల్గొనాలని టిఎస్ సి పి ఎస్ ఈ యు మెదక్ జిల్లా సమన్వయ కర్త కర్రొల్ల దేవయ్య శనివారం రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు. చిన్న శంకరంపేట తహసిల్దార్ మహేందర్ గౌడ్ కు ఆహ్వానం అందజేశారు, అనంతరం టి ఎస్ సిపి ఎస్ ఈ యు రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎప్రిల్ 16 న మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం 9 గంటలకు పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహిస్తున్న పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ కి రావాలని ఉద్యోగ ఉపాధ్యాయును కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ జిల్లా సమన్వయ కర్త, కర్రొల్ల దేవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాజ్ కుమార్, రియాజ్, శ్రీకాంత్, చంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ సాక్షిగా ఎంపీపీకి అవమానం

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రోటోకాల్ లేదని ఎంపీపీ ఆవేదన

వరిగుంతం విగ్రహావిష్కరణ శిలాఫలకంపై వివాదం



నవతెలంగాణ-కొల్చారం : అంబేద్కర్ సాక్షిగా రాజ్యాంగానికి విరుద్ధంగా మండల పరిషత్ అధ్యక్షురాలికి ప్రోటోకాల్ విషయంలో అవమానం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గత వారం రోజుల క్రితం కొల్చారం మండలం వరిగంతం గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా శిలాఫలకంపై మండల పరిషత్ అధ్యక్షురాలి పేరు లేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సాక్షిగా తన పేరును శిలాఫలకంపై పెట్టక పోవడం రాజ్యాంగం ప్రకారం అవమానించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మండలంలో చాలా సందార్భాల్లో కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. ఈ విషయమై ఇప్పటికే ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా అంబేద్కర్ జయంతి రోజు వరకు శిలాఫలకంపై ప్రొటోకాల్ ప్రకారం ఎంపీపీ పేరును మార్చాలని సంబందిత నాయకులకు సూచించగా జయంతి రోజు వరకు మార్చకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం మహిళలకు రాజకీయంగా తీవ్రస్థాయిలో అవమానం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో సహించేది లేదన్నారు.

తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు శనివారం నర్సాపూర్ పట్టణంలోని షాదిఖానాలో నర్సాపూర్ మండలానికి ప్రభుత్వం నుంచి మంజూరైన 55 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలకు ప్రభుత్వం నుంచి మంజూరైన బట్టలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆడపిల్లల పెళ్లిళ్లకు కల్యాణ. లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా ఒక్క లక్ష 16 వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. గతంలో ఎక్కడ లేని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పండగలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు ఇఫ్తార్ విందులతో పాటు బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎగె మల్లేశం, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, జెడ్పీటీసీ బబ్యా నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పి వెంకట నర్సింగ్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌లు ఉన్నారు.

షహీన్ జూనియర్ కాలేజ్ స్కాలర్షిప్ టెస్ట్ విజేతలకు ప్రశంస పత్రాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



షాహీన్ జూనియర్ కాలేజ్ వారు నిర్వహించిన స్కాలర్షిప్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ఆవరణలో శనివారం సాయంత్రం ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫర్కాన్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్కాలర్షిప్ టెస్టులో 500 మంది విద్యార్థులు పాల్గొనగా సంగారెడ్డికి చెందిన 250 మంది విద్యార్థులు పాల్గొని 170 మందికి ఫీజుల్లో 50% కన్సెషన్ ఇవ్వడం జరిగిందన్నారు. టాప్ 3 విద్యార్థులకు కాలేజీలో ఉచిత విద్య రెండు సంవత్సరాలు పాటు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. స్కాలర్షిప్ టెస్టులు పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఫీజుల్లో 10% రాయితీ ఇస్తున్నామని అన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులతో బోధన ఉంటుందని, అబ్బాయిలకు అమ్మాయిలకు వేరువేరుగా బ్లాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్మార్ట్ క్లాసులు, సీసీటీవీ పర్యవేక్షణలో కాలేజీ నిర్వహణ ఉంటుందని అన్నారు. నీట్ ఐఐటి, జేఈఈ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కై షాహీన్ కాలేజీలో చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అష్రఫ్ అలీ, ఎంజి. అన్వర్ ఖాన్, కూన వేణు, గౌస్ మొయినుద్దీన్, జాకీర్ అలీ, ఇక్బాల్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు జలంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వర్గ విభేదాలతో కొట్టుకున్న బీజేపీ బీజేవైఎం నాయకులు

ఇరువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు మండల కేంద్రంలో బీజేపీ బీజేవైఎం నాయకులు వర్గ విభేదాలతో శుక్రవారం రాత్రి ఒకరిపై ఒకరు పిడి గుద్దులు, కర్రలతో దాడులు చేసుకున్నారు. సిద్ధిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ అవినీతి ఆరోపణలు ఉన్నందున అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని మద్దూరు బీజేవైఎం మండల అధ్యక్షుడు యామ శ్రీకాంత్ ఫేస్ బుక్‌లో పోస్ట్ చేశాడు. దాంతో బూరుగు సురేష్ గౌడ్ వర్గానికి చెందిన చేర్యాల మండలం సుంచనకోట గ్రామానికి చెందిన వడ్లకొండ సంజీవులు అనే వ్యక్తి తన అనుచరులతో మద్దూరు మండల కేంద్రంలో ఉన్న బీజేవైఎం మండల అధ్యక్షుడు యామ శ్రీకాంత్‌పై అకారణంగా దాడికి పాల్పడ్డాడు. బీజేపీ, బీజేవైఎం నాయకులు మండల కేంద్రంలో ఇరువురు దాడులు చేసుకోవడంతో ఒక్కసారిగా మద్దూరు మండల కేంద్రంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు 100



నంబర్‌కు డయల్ చేయడంతో పోలీసులు వచ్చి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. యామా శ్రీకాంత్ వడ్లకొండ సంజీవులు ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నారాయణ తెలిపారు..

షాదీఖానా ప్రహరీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని షాదీఖానా చుట్టూరా రూ.10 లక్షలతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశాడు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి సహకారంతో షాదిఖానా నూతన రూపును సంతరించుకోబోతుందని, ఈ సందర్భంగా ఎంపికి దుబ్బాక మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ గని వనిత భూమిరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, హార్డ్ వర్కర్ పండు, మజీద్ కమిటీ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

గుండారంలో పడకేసిన పారిశుధ్యం

కొద్ది రోజులుగా రోడ్డుపై నిలిచిన మురికినీరు

సమచారమిచ్చిన పట్టించుకొని గ్రామ పంచాయతీ, అధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి : పల్లెల్లోని వీధులు పరిశుభ్రంగా ఉండాలి..పల్లెల్లోని ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగిస్తేనే ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా అవతరిస్తుందనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించి పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమం రూపొందించి అమలు చేస్తుంది. సీఎం కేసీఆర్ సంకల్పాన్ని నీరుగార్చే విధంగా గ్రామ పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారని మండల పరిదిలోని గుండారం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తన ఇంటి అవరణం వద్ద రోడ్డుపై గత కొన్ని రోజులుగా మురికినీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారి జ్వరాల భారిన పడుతున్నామని..పలుమార్లు గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబధిత మండల అధికారులకు సమచారమిచ్చినా పట్టించుకోవడం లేదని బాధితుడు పడిగెల నర్సింహారెడ్డి



అవేదన వ్యక్తం చేశారు. గతంలో పొలాల్లోకి వేళ్లే మురికినీరుకు రైతులు అడ్డుకట్ట వేయడంతో సమస్య తలెత్తిందని సంబధిత అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని నర్సింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ

కేటీఆర్ ఆదేశాల మేరకే ఆత్మీయ సమ్మేళనాలు

అర్బన్ మండల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

బీఆర్ఎస్ పార్టీకి ప్రజలలో ఆదరణ మరింత పెరుగుతుందని, ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలు మరింత దగ్గరవుతున్నారని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట అర్బన్ మండల మిట్టపల్లిలో ఆదివారం నిర్వహించే టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా శనివారం సాయంత్రం మిట్టపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. సిద్ధిపేట నియోజకవర్గంలో మిగతా మండలాలలో అనుకున్న దానికంటే ఆత్మీయ సమ్మేళనాలకు ప్రజాదరణ ఎక్కువగా లభించిందని సిద్ధిపేట అర్బన్ మండలంలో కూడా ఆదరణ లభిస్తుందన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి సకాలంలో ప్రజలు చేరుకునేలా యువజన సంఘం నాయకులు పార్టీ కార్యకర్తలు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మేళనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, అర్బన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కమలాకర్ రావు, కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు తుపాకుల బాలరంగం, ప్రవీణ్ రెడ్డి, సర్పంచులు జయశ్రీ రమేష్, తన్నీరు రేణుక శ్రీనివాస్, కొమ్ము రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, టిఆర్ఎస్ అర్బన్ మండల శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, ఎంపీటీసీలు స్రవంతి ప్రశాంత్, బోనాల రంగం, సర్పంచ్‌లు శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు అంకుష్ వలి, కుమార్ యాదవ్,రంగదాంపల్లి శ్రీనివాస్, భాస్కర్, రంగం, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి బాధాకరం

దుబ్బాక ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ దుద్దెడ పెద్ద కుంటయ్య శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు మృతుని కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుద్దెడ పెద్ద కుంటయ్య మృతి అత్యంత బాధకరమని, ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

హనుమాన్ దేవాలయ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్ : శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయం పున ప్రతిష్ఠ మహోత్సవం ఆహ్వానం పత్రికను మండల కేంద్రమైన మర్కుక్ హనుమాన్ దేవాలయం వద్ద ఆలయ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు అప్పాల మాధవ శర్మ ,మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి గారి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సర వైశాఖ పంచమి 10-5-2023 బుధవారం నుండి సప్తమి 12-5-2023 శుక్రవారం వరకు సంకట విమోచన హనుమాన్ దేవాలయం పున ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను నిర్వహించనునట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసి శంకర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిని మహేష్,బాబూరి సతీష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,అజయ్ రెడ్డి, సాయిరెడ్డి,పాపుల్ల రాజు, కార్తిక్ శర్మ,శుధకర్ రెడ్డి, భిక్షపతి తదితరులున్నారు.

చిట్టాపూర్ సర్పంచ్ పోతనక రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



నవ తెలంగాణ మిరుదొడ్డి : దుబ్బాక నియోజకవర్గంలోని చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ పేదలకు సేవను అందించానని తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. త్వరలో తన అనుచరులతో భవిష్యత్తు కార్యాచరణ తెలియజేస్తామని వెల్లడించారు.

ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ-దౌల్తాబాద్



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మస్కూరి నారాయణ (38) మధ్యాహ్నం తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహన్ని తరలించామని పోలీసులు తెలిపారు.



నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా



నవతెలంగాణ-దుబ్బాక

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు 1వ వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత గిరి ప్రత్యేక సహకారంతో "రంజాన్ తోఫా" కిట్లను అందజేయడం జరిగిందని మజీద్ కమిటీ దుబ్బాక మండలాధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ తెలిపారు.పట్టణానికి చెందిన సుమారు 46 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగకు సరిపడా కిరాణా సరుకులతో కూడిన తోఫా కిట్లను పంపిణీ చేశామన్నారు.రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కౌన్సిలర్ రజిత గిరి అన్నారు. ఈ సందర్భంగా వారు కౌన్సిలర్ రజిత గిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడికి పితృవియోగం



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముస్త్యాల నాగేశ్వరరావు తండ్రి రామయ్య(85) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ పాలకవర్గం మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, యాట కనకమ్మ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ సందుల సురేష్, తుమ్మలపల్లి లీల-సంజీవులు, ముస్త్యాల తార- యాదగిరి, పచ్చిమడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సారూ.. గజ్వేల్‌కు రావాలి



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం సార్ ఒకసారి గజ్వేల్‌కు వచ్చి పొండ్రి. అభివృద్ధి నిలిచిపోయింది. గజ్వేల్‌కు మరిన్ని అభివృద్ధి పనులు కావాలి.. ముందుకు వెళ్లడం లేదు.. ఒక్కసారి వచ్చే సమీక్షించండి.. గజ్వేల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోసం నాలుగు సంవత్సరాలుగా గజ్వేల్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మొదటి దఫాలో 2014 నుంచి 2018 వరకు మూడుసార్లు గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ సమీక్షలు నిర్వహించిన సీఎం కేసీఆర్ రెండో దఫా గజ్వేల్ ఎమ్మెల్యేగా, ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గజ్వేల్ అభివృద్ధిపై ఒక్కసారి కూడా సమీక్ష చేయకపోవడం పట్ల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సీఎం సమీక్షిస్తే అభివృద్ధికి అవకాశం

గజ్వేల్ పట్టణంలో 2013 నవంబరులో పర్యటించిన అనంతరం మరోసారి వస్తానని సీఎం హామీ ఇచ్చారు. కరోనా, తదనంతర పరిణామాల నేపథ్యంలో వీలుపడలేదు. గతంలో గజ్వేల్కు డబుల్ బెడ్రూం ఇళ్లు, గజ్వేల్ ప్రజ్ఞాహర్ చుట్టూ రింగ్ రోడ్డు, గజ్వేల్లో మహతి ఆడిటోరియం, బాల, బాలికల ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్ల అందించడం, ములుగు మండల కేంద్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ, అటవీ కళాశాల ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధి పనులను చేపట్టారు. ఈక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నేతలతో, నాయకులతో వ్యవసాయ క్షేత్రంలో సమీక్ష నిర్వహించిన సీఎం గ్రామానికి రూ.5 లక్షలు, మండల మండలం కేంద్రాలకు 25 లక్షలు మంజూరు చేశారు. ఆ తర్వాత నిధులు పెద్దగా రాలేదు. మున్సిపల్ కేంద్రానికి రూ.50లక్షల నిధులను మంజూరు చేయడంతో పాటు ఎంపీ నిధులతో గ్రామగ్రామాన బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. ఈజీఎస్ ద్వారా ప్రతీ గ్రామపంచాయతీకి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు మండల కేంద్రంలో మినీ ఐవోసీల నిర్మాణానికి నిధులను విడుదల చేశారు. గడకు నిధులను విడుదల చేసినప్పటికీ ముఖ్యమంత్రి రివ్యూ చేస్తే భారీగా నిధులు వస్తాయన్న ఆశలో ఉన్నారు. రెండో దఫా సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంత రం గజ్వేల్ పట్టణంలోని సమీకృత మార్కెట్, మహతి ఆడిటోరియం, సమీకృత ప్రభుత్వ కార్యాల యాల భవన న ము దాయం, బాల, బాలికల విద్యాసముదాయాలను ప్రారంభించడానికి సీఎం వచ్చారు. ప్రజాప్రతినిధిగా గెలుపొంది నాలుగేళ్ల అవుతుంది. మా హయాంలో ఒక్కసారి అయినా సీఎం కేసీఆర్ మా గ్రామ సమస్యలు చెప్పుకుంటే బాగుండేది. మేము గెలిచాక ఒక్కసారన్న సీఎం రివ్యూ చేయలేదు. ఎన్నికలు సమీపిస్తున్న దరిమిలా సీఎం కేసీఆర్ ఒక్కసారి సమీక్ష చేసి గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని ఆశగా ఎదురు చూ స్తు న్నా రు. ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ పట్టణానికి వచ్చి అ బి. వృ ద్ధి పై సమీక్షించాలని నియోజకవర్గంలో 175 గ్రామాల ప్రజలు కోరుకుంటున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండోసారి గెలిచిన త ర్వాత తాము స్వయంగా చూడలేదని రెండోసారి జెడ్పి టిసిలు, ఎంపీపీలు, సర్పం చులు, ప్రజా ప్రతినిధులు చర్చించుకుంటున్నారు.

సీపీఐ నాయకుడు రామస్వామి మృతి

- సంతాపం వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిరంతరం నిరుపేదల కోసం సీపీఐలో పనిచేసిన సీనియర్ నాయకుడు, చేనేత కార్మికుడు పోగుల రామస్వామి(80) శనివారం అనారోగ్యంతో పొట్లపల్లి గ్రామంలో మృతి చెందారు. రామస్వామి మృతి చెందడం పై ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే సీపీఐ ప్రజా పోరాటాలకు ఆకర్షితుడై తుదిశ్వాస వరకు సీపీఐ సభ్యులుగా ఉండి అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా అంకిత భావంతో పనిచేసిన గొప్ప నాయకుడిని సీపీఐ కోల్పోయిందని గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తంచేశారు. పోగులరామస్వామి ఆశయాలు బాటలో నేటి యువత పయనించాలని గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మౌటంబాలయ్య, నీలం రాజారెడ్డి, వలువోజు సుదర్శనాచారి, కురుమెల్లి రాములు, బొల్లి హన్మంతు, గడిపె మల్లేశం, జోన్నగడ్డల కుమార్, బొనగిరి ఎల్లయ్య, కాంసాని బుడ్డు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట- భూంపల్లి మండల పరిధి మోతే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి పంచమ వార్షికోత్సవంలో భాగంగా కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణాహుతి, పుష్పయాగం, డోలోత్సవం, 108 కళశాలతో మహాభిషేక నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఓడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ.... హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆలయాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధితోనే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విరాజిల్లుతున్నాయన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేశారు. పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలన్నారు. భరస భక్తి భావంతో వ హ న ని క ప్రశాంతత కలుగుతుందన్నారు. అఖండ భజన కార్యక్రమంలో హరినామ స్మరణతో ఆలయం మారుమోగింది. సంతాన నాగదేవత ఆలయ అష్టమ, జ్ఞాన సరస్వతీదేవి ఆలయ సప్తమ వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భాస్కర్ రావు పంతులు, సర్పంచి శ్రీనివాస్, ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, నరసింహారెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకన డబ్బులు చెల్లించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకన డబ్బులు చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ఎస్‌సి స్పాట్ మూల్యాంకన కేంద్రం వద్ద భోజన సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఎస్ఎస్‌సి సప్లిమెంటరీ మూల్యాంకన డబ్బులు చెల్లించాలని, కోర్టు కేసులను పరిష్కరించి వేసవి సెలవుల్లో బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్ సి పరీక్ష నిర్వహణ డబ్బులు చెల్లించాలని, స్పాట్ నిర్వహణ డబ్బులు వెంటనే విడుదల చేయాలని, స్పాట్‌లో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ అసిస్టెంట్లకు డీఏ ఇవ్వాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు ఆర్ పద్మయ్య, జె. విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ సత్యనారాయణ, నాయకులు పృథ్వీధర్ రావు, రాములు, సుధాకర్, కర్ణాకర్ రెడ్డి, శివాజీ, నరేష్, శ్రీనివాస్, రవి కిరణ్, రాజు ,కృష్ణ, రత్నాకర్ భూపాల్ రెడ్డి, శ్రీనాథ్, కనకయ్య, వెంకట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా కురాడపు సతీష్



నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని వ ం ు ని గ డ్ డ వ గ్రామంలో నూతన కేవీపీఎస్ గ్రామ కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు మారాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కురాడపు సతీష్, ప్రధాన కార్యదర్శిగా మన్నే సత్యం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా బాధ్యులకు, గ్రామ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని సంఘం కోసం అహర్నిశలు ముందుండి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాబు, గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మల యాదగిరి, తుప్ప నాగరాజు, ఎల్లేష్, నవీన్, గణేష్, ప్రచార కార్యదర్శి బొమ్మల బాలకిషన్, నాయకులు బొమ్మల భాను, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

యాసంగిలో ధ్యానం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వానాకాలం సీజన్‌లో రైతులకు స్వల్ప రుణాలు 70 లక్షలు, దీర్ఘకాల రుణాలు రెండు కోట్లు 70 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు. యాసంగిలో సంఘం పరిధిలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకుని మద్దతు ధర పొందలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్ సంజీవులు, వెంకట్‌నర్సు, వెంకటయ్య భాగ్యలక్ష్మి వెంకటచల్మారెడ్డి, పుష్పలత, సీఈఓ రాములు, సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, సందీప్ రెడ్డి, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

జామ మసీదులో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జామా మసీదులో ఒకటో వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత గిరి ఆధ్వ ర్యంలో ముస్లిం సోద రుల కు ఇఫ్తార్ విందును ఏర్పా టు చేశారు. మసీద్ కమిటీ మండలాధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, కమిటీ స భ్యులు ఎండి షాదుల్, ఎండి మునీర్ పలువురున్నారు.

దేశానికి ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి.



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమంలో దేశం అబ్బుర పడేలా తెలంగాణ ను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.శనివా రం మండలంలోని ఎల్ బంజేరుపల్లిలో గ్రామంలో నూతనంగా బీఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా ఆల్వాల గణేష్, ఉపాధ్యక్షుడుగా మంతూరి ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జీగా వెంకయ్యగారి స్వామి, బూత్ కమిటీ సభ్యులుగా ఆల్వాల బాలరాజు, పుల్ల అశోక్,పిట్ల శ్రీకాం త్, పిట్ల నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చా రు.నూతన బూత్ కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరంపల్లి స్వామి, నాయకులు మంతూరి రమేష్,మ్యాకల మల్లేశం, రాచకొండ నందం, నర్సాగౌడ్, లక్ష్మీనర్సయ్య, మన్నె సత్యం, బాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, పిట్ల నర్సింలు, పిట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్



నవతెలంగాణ-దౌల్తాబాద్

సీఎం సహాయ నిధి ద్వారా నిరుపేదలకు సీఎం కేసీఆర్ ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారని గాజులపల్లి సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలో గాజులపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి భాగిరెడ్డికి రూ.18000, నాగలక్ష్మికి రూ,36000లు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు బోయిని ప్రవీణ్, పంజ మల్లేశం, మారుపాక కనకయ్య గొల్లపల్లి, సహదేవ్, యూత్ సభ్యులు గాడి రాజు, కర్ణాకర్, బండి సంతు, దూదేకుల శాదుల్, దాసరి మల్లయ్య, పంజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో శనివారం క్రికెట్, వాలీబాల్ గ్రామ స్థాయి టోర్నమెంటును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజ స్వామి ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని ఆయన తెలిపారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించిన అవసరం ఎంతగానో ఉందని గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలో టోర్నమెంట్ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు మూడు రోజుల పాటు టోర్నమెంట్ కొనసాగనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ సమంతా యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-తొగుట

అంబేద్కర్ సమతా యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు టంకరి స్వామి తెలి పారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులుగా టంకరి స్వామి, అధ్యక్షులుగా కల్లేపు భాను చందర్, ప్రధాన కార్యదర్శిగా ఈదుగాల్ల కర్ణా కర్, ఉపాధ్యక్షులుగా పులిగారి పోచయ్య, వడ్డే నందు, బ్యాగరి మహేష్, సహాయ కార్యదర్శులుగా మన్నే స్వామి, బ్యాగారి చందు, కోశాధికారిగా కల్లె పు నవీన్, కార్యవర్గ సభ్యులు గా కల్లేపు భాస్కర్, ఈదుగళ్ళ కుమార్, సలహాదారులు గా వడ్డే కిష్టయ్య, పోతరాజు రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు.

వడ్డీలేని రుణాల పత్రాలు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ఎంపీపీ జాప అరుణాదేవి అన్నారు. శనివారం నంగునూరు మండల పరిధిలోని మైసంపల్లి మహిళ గ్రామ సమైఖ్య కార్యాలయంలో మహిళలకు వడ్డీలేని రుణాల పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడిన వడ్డీలు తిరిగి పొదుపు సంఘాల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలు తీసుకొన్న రుణాలకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి, విఓఏ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంబలి పంపిణీ కేంద్రాలతో బాటసారులకు ఉరాట



నవతెలంగాణ - సిద్దిపేట

అంబలి పంపిణీ కేంద్రాలతో బాటసారులకు ఉరాట అని కేఆర్ఆర్ ఫౌండేషన్ ట్రస్టు సభ్యులు జవన రమేష్ అన్నారు. పట్టణంలోని మార్కండేయ గుడి వీధిలో కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రయి ద్వారా ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బాలగోని గౌరీ శంకర్, కొండలవాడి సతీష్, రేగుళ్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆరెస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త కదలి రావాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజలకు చేరేంత వరకు ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించినట్లుగా ఏఎంసి కార్యదర్శి జి.పరమేశ్వర్ తెలిపారు. వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,ఏఎంసీ డైరెక్టర్లు కాచం నాగార్జున,కోల వెంకటస్వామి గౌడ్,కొన్నేటి సుధాకర్,బోడోల్ల దేవరాజు యాదవ్,

సామాజిక సేవలకు దళిత రత్న అవార్డులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అందించే అవార్డులను హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో హుస్నాబాద్ కు చెందిన సావుల రాజమౌళి, బోజు రవీందర్, సావుల శ్రీనివాసుకు దళిత రత్న పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య చేతుల మీదుగా దళిత రత్న పురస్కారాన్ని అందుకున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సేవలను గుర్తించి అవార్డులు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు.

కొమ్ము నవీన్‌కు దళిత రత్న అవార్డు

నవతెలంగాణ-ములుగు



మండల పరిధిలోని శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌కు దళిత రత్న అవార్డు రవీంద్రభారతిలో అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లో రవీంద్రభారతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత రత్న అవార్డును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల వర్కింగ్ కమిటీ చైర్మన్‌లు మేడి పాపయ్య మాదిగ జంగా శ్రీనివాస్ మాల వైస్ చైర్మన్ రాజలింగం చేతుల మీదుగా అందజేశారు వారు మాట్లాడుతూ ములుగు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము నవీన్ కుమార్ తన వంతు బాధ్యతగా బహుజన దళితులకు చేస్తున్న సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవలు ఇక ముందు ఎన్నో చేయాలని వారన్నారు. కొమ్ము నవీన్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ఎంతో సంతోషంగా ఉందని, తనను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఐఎఎస్ రాహుల్ బొజ్జా, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ యోగితా రాణి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల వర్కింగ్ కమిటీ చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దేవాలయాభివృద్ధికి భూమి విరాళాలు స్ఫూర్తిదాయకం

- మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్
- భూదాతకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



అధికారుల అండదండలతో పలువురు భూములను అక్రమించుకుని బెదిరింపులకు పాల్పడుతూ అక్రమార్జనకు ఊతం పోస్తున్న ఈ రోజుల్లో లక్షల విలువ చేసే తన వ్యవసాయ సాగు భూమిని దేవాలయాభివృద్ధికి విరాళాలమందజేయడం స్ఫూర్తిదాయకమని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ కొనియాడారు. మండల కేంద్రానికి చెందిన ఐలేని శ్రీనివాస్ రెడ్డి తన తాత నానమ్మ జ్ఞాపకార్థం సుమారు 0.30 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాభివృద్ధికి ఇటీవల విరాళాలమందజేశారు. శనివారం శ్రీనివాస్ రెడ్డిని మాలమహానాడు నాయకులు అభినందించి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరవేణీ పోచయ్య, వడ్లూరు గ్రామ ఉప సర్పంచ్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, నాయకులు మాంకాల ప్రవీణ్,డీవీ రావు, ర్యాకం రాజు,పులి రమేష్, పబ్బతి రమేష్, పబ్బతి మల్లేశం తదితరులు పాల్గొన్నారు .

గుడి నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి ఓఎస్డీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణ పనులను మంత్రి ఓఎస్డీ బాల్ రాజు శనివారం పరిశీలించారు. పనుల వివరాలను గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్‌లను అడిగి తెలుసుకున్నారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు మార్బుల్ మేజర్‌మెంట్ కొలతలు తీసుకుని వెళ్లినట్లు నాగేందర్ వివరించారు. మే 11 నుంచి 14వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పట్నం రాములు(36)ఇటీవల మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, నాయకులు చెక్కలి రాములు, పిట్ల సాయిలు ,పిట్ల రాములు, తదితరులున్నారు.

మల్లన్న స్వామి భక్తులకు నిత్యాన్న ప్రసాదం పెంపు

నవతెలంగాణ -కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకునే భక్తులకు నిత్యాన్నప్రసాదం పెంపుదల చేశారు. ఇందులో భాగంగా ప్రతిరోజు 100 మందికి ఆదివారం రెండు వందల మంది భక్తులకు అన్నదాన ప్రసాదం అందించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ గీస బిక్షపతి పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్



తమను సర్వీస్‌తో కూడిన రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ జగదేవపూర్ ఎంపీడీవో జూనియర్ కార్యదర్శులు ఎంపీడీఓకు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నందున తమను ఎగ్జామ్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా తమను రెగ్యులర్ చేయాలని కోరారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పల్లె ప్రగతి, డంపింగ్ షెడ్డు, వైకుంఠధామం, హరితహారం, గ్రీనరీ, రికార్డుల నిర్వహణ, ఉపాధి హామీ పనులు, విలేజ్ పార్కులు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, తదితర కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, గజ్వేల్ డివిజన్ కోఆర్డినేటర్ ప్రశాంత్, మండల అధ్యక్షుడు వేణు, జనరల్ సెక్రెటరీ సత్యం, మరియు ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దూరు



పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మృతి చెందిన సంఘటన కూటిగల్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మద్దూరు ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన నల్ల ఉప్పలయ్య అనే వ్యక్తి తన కూతురు వివాహానికి అప్పులు ఎక్కడ పుట్టడం లేదని మనస్తాపం చెంది ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

నేటి నుంచి సీపీఐ ప్రజా చైతన్య యాత్ర

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లేశ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఈనెల 16న ఉమ్మడి కరీంనగర్‌లో ఈ నెల 16వ తేదిన సీపీఐ ప్రజా చైతన్య యాత్రను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రారంభిస్తారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా చైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో 5 జిల్లాల సీపీఐ కార్యదర్శులతో కలిసి ఈ నెల 16 నుంచి 27 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలైన సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ప్రజా పోరు యాత్ర ఉంటుందన్నారు. ప్రజా చైతన్య యాత్రకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు హాజరవుతారన్నారు. ప్రజా చైతన్య యాత్ర జయప్రదానికి సీపీఐ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువతి యువకులు రైతులు కూలీలు కార్మికులు కర్షకులు సానుభూతి పరులు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

నిరుపేదలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి రంగ ప్రకాష్‌ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వైశ్య భవనం, కొత్త వెంకటేశ్వర దేవాలయం వద్ద నిరుపేద మహిళలకు చీరలు, పులిహోర పంపిణీ చేసినట్లు ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, చకిలం రవి, చొక్కారపు శ్రీధర్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, అయిత శంకర్, మాంకాళ సంతోష్, మాంకాల సుప్రియ, మర్యాల వీరేశం, వైశ్య భవనం అధ్యక్షుడు గట్టు రవీందర్, తిమ్మిశెట్టి వీరేశం, ఉప్పుల రమేష్, ఇల్లెందుల నాగేందర్, జూలూరు రవి, శివ్వ వీరేశం, చీకోటి వెంకటేశం పాల్గొన్నారు. మానసిక వికలాంగుల విద్యాలయంలో అన్నదానం చీకోటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు చీకోటి కృష్ణమూర్తి-వసుంధరల సహకారంతో అభయజ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో అన్నదానం నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొడుపునూరి కృష్ణవేణి, చకిలం రవి, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, అయిత శంకర్, మాంకాల సంతోష్, మంకాల సుప్రియ, జోజి , ఇల్లెందుల నాగేందర్, శివాని, శశాంక్ పాల్గొన్నారు.

హైబ్రిడ్ వరి విత్తనాలపై రైతులకు అవగాహన

నవ తెలంగాణ-దౌల్తాబాద్



గ్రామానికి చెందిన ఉమ్మడి నరసింహారెడ్డి రైతు నాథ్ 20/20 రకాను సాగు చేయగా రైతులు, నాథ్ సీడ్స్ కంపెనీ ఏజీఎం శివ ప్రసాద్ రావు పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాథ్ సీడ్స్ కంపెనీ సిబ్బంది రైతులకు పంట రక్షణకు చేపట్టవలసిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ అఖిల్ సాయి, డీలర్ నాగప్ప చుట్టుపక్కల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రజల కోరిక తీరింది



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణం లోని రాజిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే చెరువు కట్టపై సీసీ రోడ్డు పూర్తవుతుందని మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం చెరువుకోటపై జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. సుమారు దశాబ్ద కాలం నుంచి రాజిరెడ్డి పల్లె ప్రజలు చెరువు కట్టపై సిమెంటు రోడ్డు వేయాలని కోరడంతో సమస్యను మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల దృష్టికి తీసుకుపోయినట్లు ఆమె పేర్కొన్నారు. దీంతో నిధులు మంజూరు కావడంతో సిమెంటు రోడ్డు వేయిస్తున్నట్లు ఆమె చెప్పారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుంచి నేరుగా రాజీవ్ పార్క్ మీదుగా రాజిరెడ్డిపల్లికి నేరుగా రావచ్చని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా రాజిరెడ్డిపల్లి నుంచి మంకాలమ్మ టెంపుల్ దేవస్థానం వరకు మంచి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. దశాబ్ద కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు తక్షణ పరిష్కారానికి మార్గం దొరికిందన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి మూలంగానే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలి అభివృద్ధి శర వేగంగా జరుగుతుందన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

- నీళ్లతో అభిషేకం చేసిన మహిళలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో నాభిశిల (బొడ్రాయి) ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులు, బొడ్రాయి విగ్రహానికి గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో నీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం కుల పెద్దలు సాంప్రదాయం ప్రకారం బోనాల పండుగ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సిరికొండ మణి, కోఆప్షన్ సభ్యులు రహీం పాషా, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా యజ్ఞం



నవతెలంగాణ-తొగుట

ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం ఘనంగా ప్రారంభమైంది. శనివారం రాంపూర్‌లో శ్రీ శాకంబరి పెద్దమ్మ పెద్దిరాజుల దేవాలయంలో శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో దేవాలయంలో యజ్ఞం నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. ఆదివారం పెద్దమ్మ బోనాలు తీయుట, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్యామల ఆంజనేయులు,ముది రాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మన్నె శేఖర్‌కు దళిత రత్న అవార్డు



నవ తెలంగాణ,- గజ్వేల్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన మన్నె శేఖర్‌కు దళిత రత్న అవార్డు దక్కింది. ఈ అవార్డును ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కొప్పుల ఈశ్వర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, జయంతి ఉత్సవ కమిటీ వర్కింగ్ చైర్మన్లు మేడి పాపన్న, జంగా శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. దళిత రత్న రావడంతో నాపై ఇంకా బాధ్యత పెరిగింది అన్నారు. నా సేవలను గుర్తించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ -గజ్వేల్

కొండపాక మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన కుమార్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా గజ్వేల్ పట్టణంలో కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని అధైర్య పడవద్దని ఆ కుటుంబానికి ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బురుగు పల్లి కృష్ణారెడ్డి. దేవేందర్ చౌదరి ,అజ్గర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జాలిగామ ప్రతాప్ రెడ్డి. సమీర్ . సంగపూర్ సల్మాన్, కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన జక్కుల మల్లయ్య, గంగాధర హన్మంతు ఇరువురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బీఆర్ఎస్ నాయకులు లక్ష్మన్, మహిపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు ఎర్రవెల్లి శ్రీనివాస్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు ఆదర్శ పాఠశాల ఎంపిక ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నేడు పరీక్ష జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 16వ తేదిన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంట్రన్స్ ఎగ్జామ్‌కు 102 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.

నేడే 6వ తరగతికి రాత పరీక్ష

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 16వ తేదిన ఆదివారం రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కాట స్లీవ్ రాజు తెలిపారు. మొత్తం 174 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు హాల్ టిక్కెట్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి



నవ తెలంగాణ రాయపోల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ రాయపోల్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో మునయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయడంలో కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ 11న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియమకాలు చేపట్టడం జరిగిందని, అప్పుడు మూడు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని మాత్రమే నిర్ణయించారని మళ్ళీ ఆ ప్రొబేషన్ కాలాన్ని సంవత్సరం పొడిగించినప్పటికీ 2023 ఏప్రిల్ 11 తో నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తయింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. ఓపిఎస్ లను జెపిఎస్ లగా మార్చాలన్నారు. గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేదని వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. మండల పరిధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వంటావార్పు విజయవంతానికి కమిటీల ఏర్పాటు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించేందుకు ఈనెల 21న పట్టణ కేంద్రంలోని అంగడి బజారులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 12 వార్డులకు కమిటీలను నియమించినట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ తెలిపారు. పట్టణంలోని వాసవి గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 12 వార్డులకు సంబంధించిన కమిటీలో వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాల భాద్యులను నియమించినట్లు తెలిపారు. ఈ వంట వార్పు విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ఈ వంట వంటా వార్పుతోనైనా పాలకులు, అధికారులు జ్ఞానోదయం తెచ్చుకుని పాత పద్ధతిలోనే పన్నుల విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ నెల 21న జరుగే వంటా వార్పు కార్యక్రమాన్ని ప్రజలు, వార్తక వాణిజ్య వర్గాలు,కార్మికులు, కర్షకులు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజెన్స్ విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో కాంగ్రెస్, సిపియం, సిపిఐ, ఏఐఎఫ్ బీ, బీఎస్పీ, టీడీపీ, చాబర్ అఫ్ కామర్స్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఇంటి పన్ను బాధితుల సంఘం నాయకులు ఆముదాల మల్లారెడ్డి, పుర్మ ఆగం రెడ్డి, ఆది శ్రీనివాస్, అందె బీరయ్య, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, మల్లిగారి యాదగిరి, బుట్టి భిక్షపతి, మంచాల చిరంజీవులు, కొంగరి వెంకట్ మావో, సనవాల ప్రసాద్, బండి సుదర్శన్, పుట్ట రాజు, బండకింది అరుణ్ కుమార్, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు



సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

వడగళ్ల వర్షం కారణంగా వరి పంట నష్టం జరిగిందని రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుందని సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలో వర్షం కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈదురు గాలులతో రాళ్ల వర్షం కారణంగా సుమారుగా 120 మంది రైతులు పంట పొలాలు 400 ఎకరాలలో నష్టం జరిగిందని అన్నారు. చేతికి వచ్చిన వరి పంట నష్టం జరగడం చాలా బాధాకరమని అధికారులతో పూర్తిస్థాయి లో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. రైతుల బాధపడొద్దు అని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. వీరి వెంట సర్పంచ్ పంజా భాగ్యలక్ష్మి బాలయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఏడి పద్మ, మండల వ్యవసాయ అధికారి పర్శరాం రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏఈఓ కవిత , ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు చంద్రం,మిట్టపల్లి నాగరాజు, బాలరాజు రవీందర్ రైతులు పాల్గొన్నారు.

పాత పింఛన్ సాధనకు 16న పింఛన్ మార్చ్



నవతెలంగాణ- వర్గల్

నూతన పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ సాధించే దిశగా ఈ నెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో పెన్షన్ మార్చ్ నిర్వహిస్తున్నమని టీఎస్‌సీపీఎస్‌యూ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వర్గల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని సుప్రీం తీర్పు ఇచ్చిందని,30 ఏళ్ల సర్వీస్ చేసి రిటైర్ అయిన వ్యక్తి కి వృద్ధాప్యం లో ఆర్థిక అసరా కోసం పెన్షన్ సౌకర్యం ఉండేదని కానీ 2004 సెప్టెంబర్ 1 నుండి కేంద్ర ప్రభుత్వము ఆ విధానం రద్దు చేసి ఉద్యోగుల సొమ్ము ను స్టాక్ మార్కెట్ లో పెట్టే నూతన పెన్షన్ పథకం అమలులో కి తెచ్చిందని ,గత దశబ్దకాలంగా తెలంగాణ నేత స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యం లో జాతీయ స్థాయి లో చేస్తున్న ఉద్యమాల ఫలితంగా ఢిల్లీ,పంజాబ్,ఛత్తీస్ ఘడ్,రాజస్థాన్,హిమాచల ప్రదేశ్ రాష్ట్రాల లో పాత పెన్షన్ పథకం పునరుద్దరణ జరిగిందని మల్లికార్జున్ తెలిపారు.అదే దిశగా తెలంగాణ రాష్ట్రం లో పాత పెన్షన్ సాధించే క్రమం లో ఈ నెల 16 న నిర్వహిస్తున్న పెన్షన్ మార్చ్ లో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హరిత గ్రామంగా చింతమడక



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

హరిత గ్రామంగా చింతమడకను మార్చాలని రాష్ట్ర పీసీసీఎఫ్, ఐఎఫ్ఎస్ ఆర్ఎం డోబ్రియల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సీఎం స్వగ్రామమైన చింతమడక ను స్టేట్ ఫారెస్ట్ పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ పరిశీలించారు. ఫారెస్టులో ఏర్పాటు చేసిన పార్కు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం పచ్చని చెట్లు, పూల తో అందంగా అలంకరించాలన్నారు. గ్రామంలోని రోడ్ల వెంట ఇరువైపులా, ఇండ్ల వద్ద కావాల్సినన్ని మొక్కలు నాటాలన్నారు. గ్రామాన్ని పచ్చగా మార్చడంలో తన వంతు భాద్యతగా గ్రామాన్ని దత్తత తీసుకోనున్నట్లు తెలిపారు. ఎలాంటి మొక్కలు అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పచ్చని చెట్లతో గ్రామాన్ని మోడల్ గ్రామంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీసీఎఫ్ ఐఎఫ్ఎస్ సైదులు, డీఎఫ్ఓ శ్రీనివాస్, ఐఎఫ్ఎస్, ఎస్ఆర్ఎ దుబ్బాక స్నేహలత, సిబ్బంది. సర్పంచ్ హంసకేతన్ రెడ్డి, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.